


ఆదివారం | 29 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

# మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య

- దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** హైదరాబాద్ మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు.సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను మిగతా 2 లో...

# రాష్ట్రానికి ఆదర్శంగా...
# ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు
- ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి
- ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు
- ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి
- వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు.ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో మిగతా 2 లో...

# కల్లూరు పెనుబల్లిలో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చేయండి..
## ఎమ్మెల్యే రాగమయి

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహను కలిసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహను హైదరాబాదులోని సెక్రటేరియల్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని కల్లూరు, పెనుబల్లి మండలాలలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయనకు విన్నవించారు. సత్తుపల్లి లోని మిగతా 2 లో...

## తాము పని చేసే చోటే
# తమ పిల్లలకు అడ్మిషన్

- ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించిన ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయులను అభినందించిన మండల విద్యాశాఖ అధికారి



**బోనకల్,జూన్ 28,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలోనే సొంత కుమారులు,కుమార్తెలు చదువుతున్న ఉపాధ్యాయులు ఉన్నారు.ఈ విషయం చాలామందికి ఆదర్శంగా నిలవడమే కాక స్థానిక పిల్లల తల్లిదండ్రులు చాలామంది తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు,తమ మిగతా 2 లో...

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల
# ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు
- సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం 2 లో...

## మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య

(మొదటి పేజీ తరువాయి...)
దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు.ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

## కల్లూరు పెనుబల్లిలో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చేయండి.. ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)
పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి, నిర్మాణం పూర్తయిన 100 పడకల ఆసుపత్రి గురించి, నూతనంగా నర్సింగ్ కాలేజీ భవనం గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజక వర్గం లోని సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా,సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకి డయాలసిస్ పేషెంట్లు పెరుగుతున్నారని,సత్తుపల్లి ఒక్కటే సరిపోవ టం లేదని, బయట డయాలసిస్ చేపించుకోవాలంటే 6వేల వరకు వెచ్చిం చాల్సి వస్తుందని,వారిని దృష్టిలో పెట్టుకొని రెండు డయాలసిస్ సెంటర్లను కావాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళాను అని అన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)
రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు.పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి .... కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)
తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి,సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకు న్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. 4వ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్ధ్యానికి మరింత సిబ్బంది నియమించు కోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు.అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల



నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు,ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సి న పరికరాలు అందజేస్తామని, కాంట్రా క్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతా మని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక ర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికా రులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అంతకు ముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు.కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌక ర్యాలు అందుబాటులోకి వస్తాయ ని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయా లన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలిం చారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగ తిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీల సంద ర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహా రావు, గాదె చెన్నా రావు, గొర్ల మారి రామ్మో హన్ రెడ్డి, కమల్ పాషా తదితరులు ఉన్నారు.

## తాము పని చేసే చోటే తమ పిల్లలకు అడ్మిషన్

(మొదటి పేజీ తరువాయి...)
పిల్లలను ప్రభుత్వ పాఠశాలల చేర్పించడం ద్వారా ప్రజలకు నమ్మకం కలిగేలా చేస్తున్నారు.తాజాగా మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయురాలు గంగాభవాని పిఎస్ నారాయణపురం (ఎస్సీ) తన కుమారుడిని,మరో ఉపాధ్యాయురాలు గంగుల పావని పిఎస్ నారాయణపురం తన కుమార్తెను వారు పనిచేసే ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించారు,దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని వారు నిరూపించారు,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులు గంగాభవాని పావనిలను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య శనివారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జానకీపురం ఉన్నత పాఠశాలల్లో జరిగిన సన్మాన కార్యక్రమంలో అభినందించి ఘనంగా సన్మానించారు జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి డి పుల్లయ్య మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆదర్శంగా నిలిచారని అన్నారు.వీరితోపాటు జానకిపురం ఉన్నత పాఠశాలలో ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించడం శుభపరిణామని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పద్మారాణి, ఎల్ .కాంతారావు, జి . శ్రీనివాసరావు, ఏ. నాగేందర్, రత్నాకర్, కె.యోహన్, పిడి హర్షిత , బేబీ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

- చెరుకు అభివృద్ధి మండలి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్.



**నేలకొండపల్లి, జూన్ 28 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్ పిలుపునిచ్చారు. మండలం లోని మండ్రాజుపల్లి లో లీలాప్రసాద్ మనవరాలి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు బ్యాగులు, కుర్చీలను వితరణ గా అందించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్య ను అందిస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెల్లూరి అనురాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్మీరా, అంగన్వాడీ టీచర్ సుజాత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## నాకు నా భర్త నుంచి న్యాయం జరగాలి

- బాధితురాలు ఆవేదన

**కారేపల్లి, జూన్ 28, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఏనుగు శివయ్య నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుని కుమారుడు పుట్టిన తర్వాత వేధింపులకు గురి చేసాడని, ఈ విషయమై కోర్టులో కేసు నాకు అనుకూలంగా తీర్పు వచ్చినా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ,తనకు తన కుమారుడికి న్యాయం చేయాలని బాధితురాలు శైలజ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మాదారం గ్రామానికి చెందిన శైలజ అనే నేను 16 సంవత్సరాల క్రితం మా గ్రామానికి చెందిన ఏనుగు శివయ్యను ప్రేమించి కొత్తగూడెంలో వివాహం చేసుకున్నట్లు తెలిపారు. మాకు 16 సంవత్సరాల కుమారుడు ఉన్నాడని ప్రస్తుతం ఏడవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. తన భర్త శివయ్య తనపై అనుమానాన్ని పెంచుకొని కుమారుడు విషయంలో గొడవలు జరిగిన క్రమంలో కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు డిఎన్ఏ టెస్ట్ నిర్వహించి ఇరువురి కుమారుడని తేల్చినట్టు తెలిపారు. శివయ్య పేరు మీద ఉన్న భూమి మనవర్తి కింద కుటుంబ పోషణ కోసం ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు. అయితే తన భర్త శివయ్య మాదారం గ్రామానికి చెందిన స్వాతి అనే ఆమె తో సహజీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తన పేరు మీద ఉన్న భూమిని విక్రయించేందుకు సంసిద్ధం కాగా ఎమ్మార్వో కార్యాలయంలో



ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తన కుటుంబ పోషణ నిమిత్తం రెండు ఎకరాల భూమిని కుటుంబ పోషణకు వర్తించే విధంగా న్యాయం చేయాలని మండల అధికారులు ఎమ్మార్వో, కారేపల్లి ఎస్సైలను కోరుతున్నానని ఆమె పేర్కొన్నారు. ఈ విషయమై కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

# మధ్యాహ్నం భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

- **పాఠశాలలు పచ్చదనంతో కళకళలాడాలి**



**నేలకొండపల్లి, జూన్ 28 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందేనని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తో పాటు పలు అంశాల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో గడ్డి లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా అప్రమతంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ను పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి గడ్డి లేకుండా ఎప్పటికప్పుడు తీయించాలని సూచించారు. వివిధ రకాల పూల మొక్కలతో కళకళలాడే విధంగా మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తొర్తి గురవయ్య, ఉపాధ్యాయులు నాగుల్మీరా, పంచాయతీ కార్యదర్శి రామారావు, అంగన్వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేడు సినీ సంగీత విభావరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్వర సుధా మ్యూజిక్ యూనిట్ ఖమ్మం 33వ వార్షికోత్సవ సందర్భంగా 29.6.205 న ఆదివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సంగీత విభవాని నిర్వహిస్తున్నాం నిర్వాహకులు తెలియజేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వై హనుమంతరావు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి సృజనహిత డాక్టర్ వనం కృష్ణవేణి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేసినారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కే మాధవరావు ఉపాధ్యక్షులుగా వి.వి రెడ్డి, కోశాధికారి పి.జే వినయ్ కుమార్ వేదిక పర్యవేక్షకులు పిన్నేల్లి యాదగిరి తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

- **మండల వైద్యాధికారి బి. సురేష్**



**కారేపల్లి, జూన్ 28, ప్రజా జ్యోతి :** విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని మండల వైద్యాధి కారి బి.సురేష్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూరిబా విద్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు శని వారం విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మాట్లాడుతూ చెడు వైరస్లు శరీరంలోకి వివిధమార్గాల్లో ప్రవేశించి వ్యాధులను తెచ్చిపెడతాయి. అన్నా రు. భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రపరచుకోవాలని టాయిలెట్కు వెళ్లినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని అన్నారు.దంతక్షయం, నోటిలో వాసన రాకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా దంత పరిశుభ్రత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య, ఉపాధ్యాయులు ఏం స్వాతి, విజయ, మమత, ఏఎన్ఎం సులోచన, సరస్వతి, ఏ. చందన, వర్కర్లు దేవి, కర్ణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## యాచకునికి సపర్యాలు చేసిన ఎన్జీవో డాక్టరేట్ శ్రీనివాస్



**తల్లాడ, జూన్ 28 (ప్రజా జ్యోతి ):** తల్లాడలోని లూర్ద్ మాత మార్బుల్స్ టైల్స్ ఎదురుగా వైరా మార్గం నుండి తల్లాడ చేరుకున్న ఓ యాచకునికి జుట్టు అట్టలు కట్టి ఊడల మర్రిలా వేలాడుతుంది. ఈ విషయం తెలుసుకున్న ఎన్జీవో డాక్టరేట్ ఇస్నపల్లి శ్రీనివాస్ అతనికి సఫర్యలు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బట్టలు చినిగి చినిగి పోయి శరీరం నుండి దుర్వసన వస్తోన్న సంఘటన చూసి చలించి యన్ జీ ఓ రాధా కృష్ణమూర్తి, మార్బుల్స్ యజమాని రాయల బాలారాజుకీ తెలిపి వారి సహాయ సహకారాలతో జుట్టు కత్తిరించి,రెడ్డి మెడికల్స్ వారు అందించిన షాంపులు, గ్లోజులు, ఉపయోగించి స్నానంతో పరిశుభ్రం చేశారు. మట్టమ్మా హోటల్ యాజమాన్యం (మాజీ) యమ్ పీ పీ సరికొండ లక్ష్మి పద్మా వతి, అప్పల రాజు అందించిన వస్త్రాములు యాచాకునికి దరింప చేశారు. ఈ కార్యక్రమంలో హరి ప్రియా మోటార్స్ ఏన్యూర్ హుసేన్, కొంత నగదు అందించారు. మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు శ్రీనివాస్ యన్ జీ సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు, కావేటి రాధా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కడప జిల్లా నివాసి గురప్పను శుద్ధి చేసి సాగణంపారు. ఈ సందర్భంగా స్థానిక హమాలీ వర్కర్స్, వెల్డర్స్, రంగయ్య, సురేష్, రాజు,జగన్, హన్మంత్, బాబు, బార్బర్స్, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞానదర్శిని ఖమ్మం జిల్లా కార్యవర్గం ఎన్నిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆధునిక యుగంలో సైన్స్ యొక్క ఆవశ్యకతను ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రజలలో ఉన్న మూఢ నమ్మకాలును తొలగించడానికి వాటిపైన అవగాహన కల్పించడానికి విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ ని కలిగించడానికి ఏర్పాటైన తెలంగాణ విజ్ఞానదర్శిని (రి.నెం 520/20) వ్యవస్థాపక అధ్యక్షులు టి రమేష్ ,రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆధామ్ రాజు అధ్యక్షతన శనివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఖమ్మం జిల్లా చాప్టర్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఖమ్మం విజ్ఞానదర్శిని అధ్యక్షులుగా బి.వేదన, ఉపాధ్యక్షులుగా బి.హనుమ , ప్రధాన కార్యదర్శిగా నాగరాజు దంతెనపల్లి, సహాయ కార్యదర్శిగా హ్యాండ్ రైటింగ్ హుస్సేన్ కోశాధికారిగా బి.ప్రీతమ్ గా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంస్థ యొక్క ఆశయాలను కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ఎన్నిక అయిన నూతన కార్యవర్గం తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్యం పై దాడి అమానుషం

- **ఖమ్మం పార్లమెంట్ ఆడాక్ కమిటీ సభ్యులు వడెం విజయ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజా స్వామ్యం పై దాడి అమానుషం ఖ మ్మం తెలుగు దేశం పార్టీ నగర కమిటీ శనివారం 28 6 2025 న హైదరాబాద్ మహా న్యూస్ హెడ్ ఆఫీస్ పై బిఆర్ఎస్ నాయకులు రాళ్లతో, కర్రలతో దాడి చేసి విధ్వంసం సృష్టించటం, అనేక కార్లు ధ్వంసం చేయటం, ఆఫీసు సిబ్బందిపై దాడి చేయడం, ఆఫీసులో విలువైన వస్తువులను ధ్వంసం చేయటం, ప్రజాస్వా మ్యంపై దాడి చేసినట్టుగా నే ప్రజల భావి స్తున్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థలం లాంటిది ఇది పత్రికా స్వేచ్ఛని హరించడమే.ఫోన్ టాపింగ్ విషయంలో సిట్ దర్యాప్తు చేస్తున్న విషయాలని మహా న్యూస్ ఛానల్ ప్రసారం చేసినందుకు దాడి చేయడం అమానుషం .ఇది బిఆర్ఎస్ పార్టీ ఆ ప్రజాస్వామిక, పిరికిపందచర్య. దాడి చేసిన వారిపై వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు వడ్డెం విజయ్ అన్నారు.

## ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తికి గాయాలు



**బోనకల్,జూన్ 28,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో చిన్నబీరవల్లి క్రాస్ రోడ్ సమీపంలో మధిర మండలం సిద్ధినేని గూడేనికి చెందిన పుట్ట రాంబాబు (40) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తూ హైవే షెల్టర్స్ దగ్గరలో ద్విచక్ర వాహనంపై పై నుంచి పడిపోగా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి, స్థాని కుల సమా చారం తో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది కోట భానుసహన్ మిడీదిడ్డి మిథున్ చక్రవర్తి బాధితునికి ప్రథమ చికిత్స అందించి తదుపరి చికిత్సకోసం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారులకి గాయాలు






**బోనకల్,జూన్ 28,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో శనివారం రాత్రి 9గంటలకు వైరా మండలం వల్లాపురం గ్రామానికీ చెందిన వేల్పుల పుల్లారావు మరొక వ్యక్తితో కలిసి బోనకల్ వైపు వెళ్తున్న క్రమంలో బోనకల్ వైపు నుంచి వస్తున్న లారీ అతివేగంతో ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న పుల్లారావు కి తీవ్ర గాయాలయ్యాయి,మరో వ్యక్తి కొద్దిపాటి గాయాలు అయ్యాయి,స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు,సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి లారీని పోలీస్ స్టేషన్కు తరలించారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి... జడ్జి మారగాని



**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా పట్టణంలోని మైనారిటీ జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై,న్యాయాలపై అవగాహన ఉండాలని, ఏ పని చేయాలన్నా ఆవేశంతో కాకుండా,ఆలోచనలతో పనులు చేయాలని తెలియజేశారు. క్షణిక ఆవేశాలతో,గొడవలు జరుగుతాయి కాబట్టి ఆవేశం లేకుండా ఆలోచనతో విధివిధానాలను క్రమపరుచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి మంచిని ఆలోచించి చెడుని దూరం చేసుకుని పదిమందికి ఆదర్శంగా ఉండాలని తెలియని వాటిని ఇతరులకు తెలియ చెప్పాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలతో విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు బంగారంలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సాయి నాగ సుమబాల, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గోపాల్ రావు, బార్ సెక్రెటరీ సాదు కృష్ణయ్య,కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన రష్మితకు ల్యాప్ టాప్ బహూకరణ చేసిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఇందూరి రష్మిత 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 996/1000 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందింది. ఈ అపూర్వ విజయాన్ని డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ల దృష్టికి తీసుకెళ్లారు. నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమక్షంలో రష్మితను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా, ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడేందుకు 70 వేల రూపాయల విలువ గల హెచ్పి ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ చేతుల మీదుగా బహూకరించారు. తన ప్రతిభకు తగిన గుర్తింపుగా రష్మిత, తమిళనాడు తంజావూరులోని శాస్త్ర యూనివర్సిటీలో బిటెక్ సిఎస్ఇ కోర్సులో సీటు సాధించింది. అయితే కుటుంబ పేదరికం కారణంగా చదువును కొనసాగించడంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. తండ్రి సత్యనారాయణ ముత్తగూడెం గ్రామం లో ఒక ప్రైవేటు స్కూల్లో చిన్న ఉద్యోగి. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నారై ఫౌండేషన్ లను సంప్రదించింది.కేవలం పేదరికం కారణంగా ఒక ప్రతిభాశాలి తన బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు" అనే తాత్పర్యంతో ముగ్గురు అధికారులు రష్మితకు ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు రష్మితకు "విద్యే నీకు ప్రపంచానికి పరిచయం. కష్టపడి చదువుకుంటే విజయాలు నిన్ను అనుసరిస్తాయి" అంటూ ప్రోత్సహక వాక్యాలు చెప్పారు. దాతల సహకారం తో తనకు కళాశాల ఫీజులు కట్టడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నట్లు కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు తెలియజేశారు.

## న్యూస్ యాంకర్ స్వేచ్ఛ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తిరుమలాయపాలెం మండలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులు



**తిరుమలాయపాలెం, జూన్ 28, ప్రజా జ్యోతి :** టీ.న్యూస్ చానల్లో, న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ అనే మహిళ జర్నలిస్ట్, శుక్రవారం రాత్రి బలవన్మరణానికి పలుపడిన ఘటనపై, శనివారం తిరుమలాయపాలెం మండలకేంద్రంలో, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పసలాది సత్యనారాయణ మాట్లాడుతూ.. యాంకర్ స్వేచ్ఛ మృతి జర్నలిజానికి తీరని లోటని అన్నారు.ఆమె కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, కోశాధికారి ఉబ్బని సుందర్ రావు, ఉపాధ్యక్షులు పోలేపొంగు నాగరాజు, కూరపాటి విజయ్, గౌరవ సలహాదారుడు మేకల నాగరాజు, సహాయ కార్యదర్శి యడవల్లి నాగరాజు, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, కమిటీ సభ్యులు పదముత్తుం కనకరాజు పాల్గొన్నారు.

# రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు
- తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ–పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ–పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు ,గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రముఖులతో కలిసి పుల్లమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో స్వర్గీయ నమిలికండ్ల పుల్లమ్మ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గుంజపొడుగు మహాలక్ష్మీ మాతృమూర్తి పుల్లమ్మ ఈనెల 17వతేదీ మృతి చెందారు.ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, కేసముద్రం సింగిల్ విండో చైర్మన్ వెంకన్న గౌడ్ తదితరులతో కలిసి పుల్లమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ పుల్లమ్మ కూతుళ్లు మహా లక్ష్మీ,అనసూర్య, ఉపేంద్ర,మనమళ్లు గుంజపొడుగు రాజశేఖర్,రమేష్ తదితర కుటుంబ సభ్యులను ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్,సన్నిహితులు రాంచంద్రారెడ్డి తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట నాయకులు పింగళి శ్రీనివాస్,గుజ్జునూరి బాబూరావు,గండు నాగన్న, బేతమళ్ల చంద్రయ్య,గడ్డం వెంకన్న,గాడుదుల రాజన్న తదితరులు ఉన్నారు.

## మార్పు ఆద్వర్యంలో శాంతి నిలయంకు ఆర్థిక సహాయం

**బోనకల్,జూన్28 (ప్రజా జ్యోతి ) :** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక దివ్యంగుల శాంతి నిలయంకు 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం తల్లాడ మండలం రామానుజారం గ్రామానికి చెందిన పసుపులేటి హరిబాబు, శాంతి నిలయం సందర్శించి దివ్యంగుల అవసరముల నిమిత్తం రూ" 10000 అందించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ. మానవతా దృక్పథంతో స్వచ్ఛందంగా వచ్చి మానసిక వికలాంగుల పిల్లలకు సహాయం చేసిన పసుపులేటి హరిబాబు, ప్రత్యేకంగా అభినందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శాంతి నిలయం దివ్యంగ చిన్నారులకు చేయూత అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బిజిలీ, శ్యామల, రోసాలియా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలానికి ఐటిఐ కళాశాల మంజూరీ

- పొంగులేటి ఎన్నికల సమయంలో వాగ్దానం
- మాట ఇచ్చి తప్పని మంత్రి అంటూ ప్రశంసల జల్లు
- ఊరి చివర కాకుండా గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన ప్రభుత్వ భూమిలో నిర్మించాలంటూ ప్రజల వేడుకోలు.



**తిరుమలాయపాలెం, జూన్ 28, ప్రజా జ్యోతి :** రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఐటిఐ (ఎ టి సి) కాలేజీ జీవో ప్రభుత్వం మంజూరీ చేసింది, నిర్మాణం కోసం 45 కోట్లు విడుదల చేసిన విషయంలో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట ఇచ్చి తప్పని మంత్రి అని మండల ప్రజలు పొంగులేటి పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ కళాశాలలో ఎలక్ట్రీషియన్, పిట్టర్, వెల్డర్, టెక్నికల్ కోర్సులు అందుబాటులో ఉంటాయి, పాలేరు నియోజకవర్గ, ఇతర ప్రాంతాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఊరి చివర కాకుండా గవర్నమెంట్ హాస్పిటల్ ప్రక్కన ప్రభుత్వ భూమిలో నిర్మించాలంటూ ప్రజల వేడుకోలు.

ఊరు చివర కాకుండా ఖమ్మం టు వరంగల్ హైవేకు దగ్గరలో గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమి 254 సర్వే నెంబర్లో నిర్మించి మండల కేంద్రాభివృద్ధికి, ఐటిఐ కాలేజీ విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో, మండల కేంద్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా 254 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో కొత్త ఐటిఐ కాలేజ్ ని నిర్మించాలని వాట్సప్ ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా మంత్రిని వేడుకుంటూ ప్రత్యేకమైన చర్చ కొనసాగుతుంది. గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ప్రభుత్వ భూమిలో ఐటిఐ కాలేజీ నిర్మించాలని గతంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశారు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సైతం వినతి పత్రాలు అందించిన నేపథ్యంలో ప్రజల ఆకాంక్ష మేరకు మండల కేంద్ర అభివృద్ధి దిశగా 254 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిలో ఐటిఐ కాలేజ్ నిర్మిస్తారా ? లేక ఊరి చివర నిర్మిస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- **ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం**
- **మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వెంటనే చేపట్టాలి.**





**సత్తుపల్లి జూన్28(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇంది రమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొంద వచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు.కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇంది రమ్మ ఇండ్ల కాలనిగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్దిదారులతో అన్నారు. కలెక్టర్ క్షేత్ర పరిశీలన సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఎంపిడివో లు నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్, అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మర్రి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇరువురు జర్నలిస్టుల కు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసిన టీయూడబ్ల్యూజె





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న ఇరువురు జర్నలిస్టు లకు టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి మరియు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబొయిన సాంబశివరావు ల ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకుంది. నమస్తే తెలంగాణ పత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ బండారి మహేష్ తల్లి బండారి రమణ శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో అకాల మరణం చెందారు. శనివారం రేవతి సెంటర్ లో ఉన్న మహేష్ స్వగృహానికి వెళ్లిన టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జర్నలిస్టు బృందం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ మహేష్ కుటుంబాన్ని పరామర్శించి,సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.కుటుంబ ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా ఆకుతోట ఆదినారాయణ రూ.10 వేలు ఆర్థిక సహాయం ను అందజేశారు.అధైర్యం పడొద్దు అండగా ఉంటాం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో కామెర్ల వ్యాధితో చికిత్స పొందుతున్నసాక్షి టివి ఛానల్ స్టాఫ్ వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్న సతీష్‌ను శనివారం హాస్పిటల్ కు వెళ్లి టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) బృందం పరామర్శించింది. జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు అధైర్యం చెందొద్దని యూనియన్ అండగా ఉంటోందని భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు కోరారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. సతీష్ కు యూనియన్ తరుపున తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకుంది. ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ మృతికి జర్నలిస్టుల బృందం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాక్షి టివి బ్యూరో చీఫ్ మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, మహిళ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందుల జగదీష్,అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఉట్ల వెంకట సాయికృష్ణ, గంటెలా కుమార్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, సాయి,వీడియో జర్నలిస్టులు వడ్డే పృధ్వి, గణేష్, బుర్రా రాజు, సునీల్, హరి, ముత్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- **79మందికి రూ.25లక్షల చెక్కులను పంపిణి చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**పాలేరు జూన్ 28 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను 25 లక్షల 2500 రూపాయల చెక్కులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం పంపిణి చేశారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ లు బజ్జూరి వెంకటరెడ్డి, చాట్ల పరుశురాం, పెండ్ర అంజయ్య, భీష్మాచారి, ముదిరెడ్డి కేశవరెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బొంగా నాయక్, అంజయ్య, బెల్లంకొండ కిరణ్, చిలకబత్తిని రామారావు, బానోతు రవి నాయక్, మల్లికార్జున్ గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## స్వేచ్ఛకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** కవి, రచయిత, జర్నలిస్టు స్వేచ్ఛకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ శనివారం నివాళి అర్పించింది. కొవ్వొత్తులు వెలిగించి ఖమ్మం జడ్పీ సెంటర్ లో సంతాపం ప్రకటించారు. ఆమె మరణం అత్యంత బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, బాధ్యులు సయ్యద్ ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుగా వివిధ మీడియా సంస్థల్లో తన అద్భుతమైన వ్యాఖ్యానంతో ఆకట్టుకున్నారని తెలిపారు. న్యూస్ రీడర్ గా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న స్వేచ్ఛ మనో వేధనతో బలవన్మరణానికి పాల్పడటం విషాదకరమని పేర్కొన్నారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వేచ్ఛ మృతికి జోహార్లర్పించారు.మహా టీవీపై దాడికి ఖండన వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తున్నారని మహా టీవీ పై దాడి చేయడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఖండించింది. మహా టీవీ ఖమ్మం జిల్లా ప్రతినిధి రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు ప్రకటించింది. స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసనలో నేతలు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సొంత పత్రికా,చానళ్లను నిర్వహిస్తూ ప్రత్యర్థులపై ఇష్టారీతిన వార్తలు ప్రసారం చేస్తూ వారికి వ్యతిరేకంగా వార్తలు వస్తే మాత్రం దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని అన్నారు. తాటి కాయంత అక్షరాలతో బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ప్రత్యర్థులపై విషప్రచారాన్ని సాగిస్తున్న కేటీఆర్, కేసీఆర్ తమ దాకా వచ్చేసరికి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గరిదేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, నాయకులు దువ్వా సాగర్, మానుకొండ రవికిరణ్, రామకృష్ణ, కె. నాగేశ్వరరావు, మూర్తి, కోటి శివారెడ్డి, చేబ్రోలు నారాయణ, సుభాన్, అర్షద్, పాష, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్ ఎన్నిక

**పాలేరు జూన్ 28 ప్రజా జ్యోతి:** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో గురువారం శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగాయి. ఈ మేరకు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా కూసుమంచి మండలం, ధర్మతండా నివాసి జర్పుల లాలు ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ నియామక పత్రాన్ని శనివారం లాలు కు అందజేశారు. వారి ఎన్నిక పట్ల ధర్మ తండా ప్రజలు, పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎంఈడి, ఎంసిజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలు చేసి ఈరోజు రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం ధర్మతండా గ్రామానికి గర్వకారణంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో లాలూ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని,మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏల శాఖలను ఏర్పాటు చేయాలని, లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జీవో నెంబర్ 3ను పునరుద్ధించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్,రాష్ట్ర ఇన్చార్జి సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్నాయక్, ఇతర గిరిజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల సేవాలాల్ సేన వ్యవస్థాపకులు తేజావత్ భాస్కర్, పాలేరు నియోజకవర్గ సేవలాల్ జయంతి ఉత్సవాల కోఆర్డినేటర్ జర్పుల భద్రు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



